క్లుప్తంగా

నిరుపయోగంగా..



భీమారం: భీమారంలోని జోడువాగుల వద్ద అటవీశాఖ ఏర్పాటు చేసిన కార్తీకవనంలో సందర్శకుల కోసం ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. నీటిని సరఫరా చేయకపోవడంతో మూలనపడింది. సోలార్ సిస్టం ద్వారా బావి నుంచి ట్యాంక్‌కు కనెక్షన్ ఇచ్చి కొన్నినెలలు నీటి సరఫరా చేశారు. అయితే సోలార్ సిస్టం పనిచేయకపోవడంతో నీటి సరఫరా లేక ట్యాంక్ నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

మంచిర్యాలటౌన్: జిల్లాలో షాపింగ్‌మాళ్లలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవును గురువారం ప్రకటించాలని బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి కమలాకర్, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓటేసేందుకు వెళ్లకుండా షాపులు తీస్తున్నారని, ఒకవేళ తీసినా ఓటింగ్ వేసేందుకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని కోరారు.

'లింగ వివక్ష చూపొద్దు'



అవగాహన కల్పిస్తున్న సరస్వతి

ఎదులాపురం: తల్లిదండ్రులు పిల్లల విషయంలో లింగ వివక్షత చూపించొద్దని సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ సరస్వతి అన్నారు. స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా ఈనెల 25 నుంచి డిసెంబర్ 10 అంతర్జాతీయ ప్రచారోద్యమం కార్యకమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని బొక్కలగూడలోని మగ్గంవర్క్ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, బంగారిగూడ మైనార్టీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ లింగ వివక్షతను నిర్మూలనకు కృషి చేయాలన్నారు. పోక్సో చట్టం, బాల్య వివాహ చట్టం, గృహహింస చట్టం, సైబర్‌నేరాల గురించి వివరించారు. సఖీ కేంద్రం సిబ్బంది కేసే వర్కర్ నాగమణి, పారామెడికల్ వర్కర్ సుకేష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తుకారాంను ఆదర్శంగా తీసుకోవాలి



తుకారాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

ఉట్నూర్‌రూరల్: మడావి తుకారాంను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఎక్స్ రోడ్డు వద్ద తుకారాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుకారాం ఆదివాసీలలో ఉన్నత చదువులు చదివి కలెక్టర్‌గా ఎదిగారని గుర్తుచేశారు. ఆదివాసీలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు పటేల్, సలాం శ్యాంరావు, మంగం విషంరావు, ఓమేశ్, మెస్రం ఆనంద్‌రావు, అర్క గంగారాం, పర్చకి తెలంగ్‌రావు, తొడసం జనార్దన్, అర్క సెడ్మరావు, జల్పత్‌రావు, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ



దీపాలు వెలిగిస్తున్న గురుస్వామి

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్‌లో బుధవారం నారికేళ గురుస్వామి గురిజాల నర్సయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. గణపతి, గౌరీపూజ చేశారు. గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప చిత్రపటాలను అలంకరించి పంచామృతాలతో అభిషేకించారు. గురుస్వామి మంత్రి సాయినాథ్, జక్కని గజేందర్ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు చేపట్టారు. గురుస్వాములు కదార్ల హరిప్రసాద్, సిర్కార్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- సామగ్రితో కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



నందులపల్లిలో పోలింగ్ సిబ్బందికి స్వాగతం పలుకుతున్న ఎంపీడీవో

మంచిర్యాలరూరల్(హాజీపూర్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యాయి. అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మండల పరిధిలో 32 కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. సిబ్బంది బుధవారం సాయంత్రమే చేరుకుని ఏర్పాట్లు సిద్ధం చేశారు. గురువారం ఉదయం 7 నుంచి 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగనుంది. హాజీపూర్ మండలంలో మొత్తం 42,082 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 20,472 మంది పురుషులు, 21,608 మహిళా ఓటర్లతో పాటు ఇతర ఓటర్లు ఒక్కరు మాత్రమే ఉన్నారు. దివ్యాంగుల కోసం కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు. నేరుగా లోనికి వెళ్లేలా ర్యాంపులు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలన్నీ సీసీ కెమెరాలతో నిఘా నీడలోకి వచ్చేశాయి. ఏసీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంచిర్యాల రూరల్ సీఐ తోట సంజీవ్, హాజీపూర్ ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక గ్రామాలైన ర్యాలీ, గఢ్‌పూర్‌లో పోలీసుల బందోబస్తు కట్టుదిట్టం చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రాలు

ముల్కల్లలో మోడల్ పోలింగ్ కేంద్రం, దొనబండలో మహిళా మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబు చేశారు. అరటి చెట్లు, కొబ్బరి చెట్లతో పాటు అందమైన షామియానా వేసి రెడ్‌కార్పెట్‌తో పాటు పోలింగ్ కేంద్రంలో గ్రీన్ మ్యాట్‌తో పాటు టేబుళ్లను క్లాత్ డెకోరేషన్ చేశారు. తహసీల్దార్ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

తాండూర్: మండల పరిధిలో మొత్తం 37 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ జరుగనుంది. వరంగల్ డీఎస్పీ పాండు ఎన్నికల ఇన్‌చార్జిగా, నాలుగు రూట్లలో నలుగురు సెక్టర్ ఆఫీసర్లు, రూట్ ఇన్‌చార్జీలుగా తమ విధులు నిర్వహించనున్నారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో 8 మంది సిబ్బందికి విధులు కేటాయించారు. మొత్తం 15 పంచాయతీల్లో 26,739 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

కాసిపేట: మండలంలో మొత్తం 35 పోలింగ్ కేంద్రాలు, నాలుగు రూట్లలో నలుగురు సెక్టోరియల్ అధికారులు తమ విధులు నిర్వహించనున్నారు. కాసిపేటలో మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా సాయంత్రం వచ్చిన సిబ్బందికి కార్యదర్శి, అంగన్‌వాడీల పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. మండలంలో మహిళలు 13,326, పురుషులు 13538, ట్రాన్స్‌జెండర్ 4, మొత్తం 26,868మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాసిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రాన్ని సిబ్బంది సుందరంగా తీర్చిదిద్దారు. మ్యాట్‌లు, బ్యానర్లు, పూలతోరణాలతో అలంకరించారు.

నెన్నెల: మండలంలోని 23 పోలింగ్ కేంద్రాలకు 230 మంది సిబ్బంది పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు బుధవారం చేరుకున్నారు. ఎంపీడీవో వరలక్ష్మి సిబ్బందికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మండలంలో 18,776 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

దండేపల్లి: మండలంలో మొత్తం 40,868 మంది ఓటర్లకు 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పెద్దపేటలో మోడల్ పోలింగ్ కేంద్రం, దండేపల్లి ఉన్నత పాఠశాలలో మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల సామగ్రితో బుధవారం రాత్రి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

బెల్లంపల్లిరూరల్: మండలంలో 17 పంచాయతీల్లో మొత్తం 29 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఓటర్లకు ఇబ్బంది లేకుండా కేంద్రాల్లో షామియానాలు, తాగునీటి వసతి, మూత్రశాలలు, కరెంట్ వంటి సౌకర్యాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. పంచాయతీల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

మందమర్రిరూరల్: మండలవ్యాప్తంగా మొత్తం 90 పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ బలగాలు మోహరించాయి. జైపూర్ ఏసీపీ మోహన్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు తీసుకున్నారు.

నస్పూర్: పట్టణంలో పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సిబ్బంది తమ సామగ్రితో కేంద్రాలకు చేరుకుని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పట్టణంలో మొత్తం 68,608 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 35027, మహిళలు 33569, థర్డ్‌జెండర్ 12 ఓటర్లు ఉన్నాయి. వీరికి గాను 28 పోలింగ్ కేంద్రాలు, 71 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

లక్సెట్టిపేట: మండలం మొత్తంగా 47 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్థానిక బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో బయట విద్యుత్ లైట్లు లేక బుధవారం సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌ల వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.



ముల్కల్లలో మోడల్ పోలింగ్ కేంద్రం



ముల్కల్ల మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్



సీసీసీ సింగరేణి పాఠశాలలో..



దండేపల్లిలో పోలింగ్ కేంద్రానికి చేరిన సిబ్బంది



జన్నారంలో స్వాగతం పలుకుతున్న సిబ్బంది



మందమర్రిరూరల్: సామగ్రితో సిబ్బంది



నెన్నెలలో పోలింగ్ కేంద్రానికి చేరిన సిబ్బంది



కిష్టంపేటలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది



జెండావెంకటాపూర్‌లో..



ముల్కల్ల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

హాజీపూర్‌లో బందోబస్తు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలో పోలింగ్ ప్రశాంతంగా సాగేలా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. మండలానికి మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేశ్‌కుమార్ ఇన్‌చార్జీగా వ్యవహరిస్తుండగా మంచిర్యాల రూరల్ తోట సంజీవ్, హాజీపూర్ ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు చూస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని 32 పోలింగ్ కేంద్రాలకుగాను హాజీపూర్ పరిధిలో 29, మంచిర్యాల పరిధిలో 3 కేంద్రాలున్నాయి. ఇవి సీసీ కెమెరాల పరిధిలో ఉన్నాయి. గ్రామాల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో సీఐ, ఎస్సై, 8 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 28 మంది హోంగార్డులు, సీఆర్‌పీఎస్, ఎస్ఎస్‌బీ సెంట్రల్ ఫోర్స్, ఛత్తీస్‌ఘడ్ స్పెషల్ పోలీస్, సింగరేణి సెక్యూరిటీ గార్డ్స్, ఎల్లంపల్లి సెక్యూరిటీ గార్డ్స్ మొత్తం 60 మందికి పైగా బందోబస్తులో భాగస్వామ్యం అవుతున్నారు. మండలంలోని గ్రామాలను మూడు రూట్లుగా గుర్తించి పోలీసులు ఎన్నికలు పూర్తయ్యే వరకు గస్తీ తిరుగనున్నారు.

సరిహద్దు చెక్‌పోస్టులో తనిఖీలు



తనిఖీ చేస్తున్న ఎస్ఎస్‌టీ బృందం

ఖానాపూర్: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బాదన్‌కుర్తి గ్రామంలోని జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులో బుధవారం అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎస్ఎస్‌టీ బృందం ఆధ్వర్యంలో రాకపోకలు సాగించే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు తీసుకెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది స్వామి, తదితరులున్నారు.

నేలకొరిగిన వరిపంట



కుంటాలలో నేలవాలిన వరి

కుంటాల: తుఫాన్ ప్రభావంతో మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున వర్షం కురిసింది. దీంతో వరి పంటలు నెలకొరిగాయి. కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు.

ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు



మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద పూలమొక్క కుండీలు



ఎన్నికల ప్రక్రియ పనులు చేపడుతున్న సిబ్బంది

- ఐదు మహిళా, దివ్యాంగ, యూత్ కేంద్రాలు కూడా
- మంచిర్యాల నియోజకవర్గంలో ఏర్పాట్లు

మంచిర్యాలటౌన్: ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల సంఘం ప్రతీ నియోజకవర్గానికి ఐదు మహిళా, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగ, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించి రెడ్, గ్రీన్ కార్పెట్లు వేసింది. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి, ఓటేసిన వారు ఫొటో దిగేలా ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివ్యాంగ ఉద్యోగులతో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఐదుగురు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. అందరూ మహిళలే విధులు నిర్వర్తించేలా మంచిర్యాల జెడ్పీ ఎస్ఎస్ బాలికల పాఠశాల, నస్పూర్‌లోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ మీడియం, జెడ్పీఎస్ఎస్ దండేపల్లి, జెడ్పీ ఎస్ఎస్ దొనబండ, హాజీపూర్, ఎంపీపీఎస్ లక్సెట్టిపేటలో పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మంచిర్యాల కేంద్రీయ విద్యాలయం, నస్పూర్ సింగరేణి హైస్కూల్, దండేపల్లి మండలం పెద్దపేట ఎంపీపీఎస్, హాజీపూర్ మండలం ముల్కల్ల జెడ్పీఎస్ఎస్, లక్సెట్టిపేట మండలం గుల్లకోట యూపీఎస్ కేంద్రాలను రెడ్, గ్రీన్ కార్పెట్‌లతో సిద్ధం చేశారు.



ఓటు సెల్ఫీ పాయింట్



సామగ్రితో అధికారులు



సామగ్రితో వెళ్తున్న సిబ్బంది

ఎన్నికల సామగ్రితో సిబ్బంది

నేడు అసెంబ్లీ పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యాయి. జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రూట్లవారీగా ఎన్నికల సిబ్బందిని కేటాయించారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద సిబ్బంది సామగ్రిని తీసుకెళ్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి సంతోష్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరిలు పరిశీలించారు.

- మంచిర్యాలఅగ్రికల్చర్



వాహనంలో సిబ్బంది ఎక్కుతూ..



టేబుల్ వద్ద సిబ్బంది



పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సంతోష్, సీపీ రెమా రాజేశ్వరి



పోలింగ్ సిబ్బందితో పోలీస్ సిబ్బంది



అంకూసాపూర్ సమీపంలో కాలువలో నాచు,వ్యర్థాలు

వ్యర్థాలు తొలగించరూ..

భీమారం: భీమారం సమీపంలోని గొల్లవాగు ప్రాజెక్ట్ నుంచి పంట పొలాలకు నీరందించేందుకు నిర్మించిన కాలువల్లో నాచు వ్యర్థాలతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రాజెక్ట్ నుంచి ఒక కాలువ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరందుతోంది. అయితే ప్రతీఏటా కాలువల్లో పెరిగిన నాచుతోపాటు ఇతర వ్యర్థాలు తొలగించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని అంకూసాపూర్, ఎలకేశ్వరం, మద్దికల్ గ్రామాల రైతులు అంటున్నారు. కాలువల్లోని వ్యర్థాలు తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు దిగి ఎక్కడం ఇబ్బందే



దండేపల్లి: మండలంలోని ముత్యంపేట బస్టాప్ సమీపంలో బీటీ రోడ్డు పక్కన సైడ్‌బర్మ్ మొరం కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనాలు రోడ్డు దిగి ఎక్కడం ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి సైడ్‌బర్మ్‌కు మొరం పోయించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇరుకు గదుల్లోనే పోలింగ్‌బూత్‌లు..

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలతో ఓటర్లు, సిబ్బందికి ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడమే కాకుండా ఇరుకైన గదులు ఉన్నాయి. ఓటర్ల క్యూకు కనీసం స్థలం కూడా లేదు. ఒకేసారి వంద మంది ఓటర్లు వస్తే కిక్కిరిసి పోతుంది.